క్లుప్తంగా

సంఘటితంగా కృషి చేయాలి



స్వాగతం పలుకుతున్న మహిళా మోర్చ అధ్యక్షురాలు

ఒంగోలు సెంట్రల్: పార్టీ పటిష్టతకు మహిళలు సంఘటితంగా కృషి చేయాలని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శివా రెడ్డి కోరారు. ఢిల్లీ జాతీయ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మంగళవారం జిల్లాకు వచ్చిన సందర్భంగా మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి విజయ రావు పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. జిల్లాలో మహిళా మోర్చ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

ఘనంగా ప్రతిష్టా మహోత్సవం

ఒంగోలు మెట్రో: స్థానిక ఐశ్వర్య నగర్‌లోని హరిహర సుత అయ్యప్ప స్వామి దేవస్థానంలో సోమవారం నుంచి పరివార దేవత సహిత అయ్యప్ప స్వామి 27వ ప్రతిష్ట దిన, అష్టబంధన మహా సంప్రోక్షణ మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ఆలయ ప్రధాన అర్చకుడు పరాంకుశం కేశవాచార్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాములు పరాంకుశ చక్రవర్తి, రంగ స్వామి, సమీర్ ఉదయం తొమ్మిది గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యాహ వాచనం నిర్వహించారు. నిత్య హోమం, విశేష హోమం, హారతి, నివేదన, తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

రామనామంతో భక్తిపారవశ్యం

ఒంగోలు మెట్రో: స్థానిక కేశవస్వామి పేటలోని లలిత జ్ఞానపీఠం ఆధ్యాత్మిక మందిరంలో మంగళవారం ఆధ్యాత్మిక ఉపన్యాసం జరిగింది. త్యాగయ్య, రామదాసు, పోతన వంటి రామభక్తుల గురించి అగస్త్యరాజు శివ భక్తులకు అర్థమయ్యే రీతిలో చక్కగా వివరించారు. అనంతరం మాతాజీ జ్ఞానానంద సరస్వతి అగస్త్యరాజు శివను సత్కరించారు. స్వయంపాకుల కోటేశ్వర శర్మ, నిమ్మగడ్డ ప్రసాదు, చింతలపూడి అప్పారావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వేడుకలు



హరిహరక్షేత్రంలోని సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న శిద్దా లక్ష్మీపద్మావతి

చీమకుర్తి: హరిహరక్షేత్రంలో మంగళవారం ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రత వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మాఘమాసం శుద్ధ ఏకాదశి పురస్కరించుకొని ఈ వేడుకలను నిర్వహించారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మీపద్మావతి ఈ వేడుకలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలను స్వీకరించారు.

నైతిక విలువలపై అవగాహన

చీమకుర్తి: విశ్వమానవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించటంలో ఉచితంగా ట్యూషన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు పి.మస్తాన్‌రావు తెలిపారు. మంగళవారం సంతనూతలపాడులో ఉచిత ట్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దటం కోసం ఈ ట్యూషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికి జిల్లాలో 26 సెంటర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఒంగోలు శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ గురవారెడ్డి, స్థానిక టీచర్ గ్రంధీ సంధ్యశ్రీ, స్థానికులు పాల్గొన్నారు.

రూ.1.50 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

- మా కుటుంబానికి గద్దలగుంట వాసులతో విడదీయలేని అనుబంధం
- నా చిన్నతనం మొత్తం ఇక్కడే గడిచింది
- ఇప్పుడు కూడా ఇక్కడే నివాసం ఉంటున్నాం
- రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలని బాలినేని పిలుపు



గద్దలగుంటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని, మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు: స్థానిక గద్దలగుంటలో రూ. 1.50 కోట్ల అభివృద్ధి పనులను ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మంగళవారం ప్రారంభించారు. స్థానిక పద్మావతి బేకరి నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు రూ. 45 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. గద్దలగుంటలోని పార్కులో రూ. 20 లక్షలతో మౌలిక వసతుల కల్పన, రూ. 20 లక్షలతో మహిళా భవన్ ప్రారంభించారు. గద్దలగుంట బావి నుంచి రాజీవ్ నగర్ వరకు రోడ్డు వెడల్పు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి రూ. 22 లక్షలతో పూర్తిచేసిన పనులు ప్రారంభించారు. హిందూ శ్మశాన వాటికలో రూ. 16 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను పూర్తిచేయగా దానిని ప్రారంభించారు. శ్మశాన వాటికలో వాచ్‌మేన్ రూముతోపాటు ఫైర్ ఘాట్‌ను పరిశీలించారు. అనంతరం గద్దలగుంటలో ఏర్పాటు చేసిన ఆరామ క్షేత్రాన్ని ఆయన పరిశీలించారు. గతంలో రూ. 20 లక్షలతో నిర్మించగా ప్రారంభోత్సవ సమయంలో బాలినేని హాజరు కాలేకపోయారు. దీంతో ఆయన ప్రస్తుతం పరిశీలించి నిర్మాణ పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా బాలినేని మీడియాతో మాట్లాడుతూ గద్దలగుంటతో తనకు ఎనలేని అనుబంధం ఉందన్నారు. చిన్నతనం నుంచి తాను ఈ ప్రాంతంలోనే పెరిగానని, తన తండ్రి గతంలో గద్దలగుంటలోనే నివాసం ఉండేవారన్నారు. ప్రస్తుతం కూడా తమ ఇల్లు గద్దలగుంటను అనుకునే ఉందన్నారు. తాను, తన మిత్రులు అంకబాబుతోపాటు మరికొంత మంది కలిసి ఎక్కువగా క్యారమ్స్ ఆడేవారమంటూ స్నేహితులను ఆప్యాయంగా ఆహ్వానించి పరిచయం చేసుకున్నారు. తనను వాసుగారు అని మిత్రులు సంబోధిస్తుంటే బాధగా ఉంటుందని, తనను వాసు అని పిలిస్తేనే ఆప్యాయంగా ఉంటుందన్నారు. గద్దలగుంట అభివృద్ధిలో డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, తాడి కృష్ణలత అభివృద్ధి కార్యక్రమాలపై చూపిస్తున్న శ్రద్ధను అభినందిస్తున్నానన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను గెలిపించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ఏ అవసరం వచ్చినా మీ వాసు ఉన్నాడని, నేను మీ కుటుంబంలో ఒక సభ్యుడిగానే భావించాలని కోరుకుంటున్నానన్నారు. మా నాన్నకు ప్రతి కుటుంబంతోనే సంబంధాలు ఉండేవని, ఆయన ప్రతి ఒక్కరినీ పేరుపెట్టి పిలిచేవారని అంతటి సంబంధ బాంధవ్యాలు ఉండేవని తెలిపారు. తాను కూడా తన తండ్రిలాగే ప్రతి ఒక్కరితో అనుబంధాన్ని కొనసాగించడం అలవరుచుకున్నానని, మీ అందరు తప్పకుండా ఆశీర్వదించాలని కోరుకుంటున్నానన్నారు. నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు మాట్లాడుతూ మరో కోటి రూపాయలు వర్కులు పూర్తయ్యాయని, వాటిని కూడా త్వరలోనే బాలినేని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు కటారి శంకర్, గొర్రెపాటి శ్రీనివాసరావు, గంటా రామానాయుడు, ఈదుపల్లి గురునాథం, మాజీ శాసన సభ్యుడు కసుకుర్తి ఆదెన్న, ఓగిరాల వెంకట్రావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు చింతగుంట్ల సువర్ణ, మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జి బడుగు ఇందిర, డివిజన్ అధ్యక్షుడు మురళి, కోసూరి శేఖర్, కార్పొరేటర్ బేతంశెట్టి శైలజ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికలు



27వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవ రావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న టీడీపీ నాయకులు



12వ డివిజన్‌కు చెందిన మాజీ తెలుగు యువత అధికార ప్రతినిధి తోట మహేష్ , వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు షేక్ మున్నా ఆధ్వర్యంలో..

ఒంగోలు: ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ఆకర్షితులైన పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక 27వ డివిజన్‌కు చెందిన 10 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు బాలినేనిని కలిసి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆయన ఆహ్వానించారు. మంగళవారం రాత్రి స్థానిక 12వ డివిజన్ మరాఠీపాలేనికి చెందిన తెలుగు యువత మాజీ జిల్లా అధికార ప్రతినిధి తోట మహేష్ వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు షేక్ మున్నా ఆధ్వర్యంలో బాలినేనిని కలిసి వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతి గడపలో ఓటు మిస్ కాకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తన గెలుపుకోసం కృషి చేసే ప్రతి ఒక్కరినీ తాను తప్పక గుర్తుంచుకుంటానని భరసా ఇచ్చారు.

అసమానతలు లేని సమాజం కోసం కృషి



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్యాంబాబు

ఒంగోలు: తారతమ్యాలు, సామాజిక అసమానతలు లేని సమాజం కోసం అంతా కృషి చేయాలని జిల్లా న్యాసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.శ్యాం బాబు అన్నారు. మంగళవారం స్థానిక చెరువుకొమ్ముపాలెం శివారులోని తుఫాను నగర్‌లో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తుఫాను నగర్‌కు వెళ్లి అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చట్టపరిధిలో ఆ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. గతంలో న్యాయ సేవల శిబిరాల ద్వారా జిల్లా పరిపాలన యంత్రాంగం సమన్వయంతో అక్కడ ప్రజలకు అందిన పథకాలను సమీక్షించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ , మండల న్యాయసేవాధికార సంస్థలు షెడ్యూల్ కులాలవారికి, షెడ్యూలు తెగల వారికి ఉచితంగా న్యాయ సహాయం అందిస్తుందన్నారు. అవసరమైన వారు దీనిని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవ సహాయకులు పి.సతీష్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు, హైదరాబాద్, హిమయత్ నగర్, బర్కత్‌పుర, సంయుక్తా ప్రైడ్ ఎన్ క్లేవ్, ఫ్లాట్ నెం.302 నివాసం **కాకుమాని రంగనాయకమ్మ**, భర్త లేటు **ప్రకాశరావు**, వయస్సు 71 సం॥లు అను వారు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

మా క్లయింట్ ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ వారి ఆఫీసులో దస్తావేజు నెం. 2364/1979 ద్వారా కొనుగోలు చేసి స్వాధీనము పొంది సంపూర్ణహక్కులు కలిగియున్నారు.

ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని మా క్లయింట్ నుండి విక్రయ ఖరారు అగ్రిమెంట్ ద్వారా తేది: 04.09.2023న కొనుగోలు చేసినట్లుగా ఒంగోలు పట్టణ వాస్తవ్యులు చెన్నుపాటి వెంకటేశ్వర్లు కుమారుడు వేణుగోపాల్ అనువారు మా క్లయింట్‌కు తేది:08.02.2024తో నోటీస్ జారీ చేసి అలాగే తేది: 18.02.2024న సాక్షి పత్రికలో మోస పూరితంగా తన న్యాయవాది ద్వారా ప్రకటన ఇచ్చినారు.

వాస్తవమునకు సదరు చెన్నుపాటి వేణుగోపాల్ అనునతను మా క్లయింట్‌కు అపరిచితుడు. మా క్లయింట్ ఎప్పుడూ అతనిని చూసి కాని అతనితో మాట్లాడి కాని ఎరుగరు. సదరు చెన్నుపాటి వేణుగోపాల్ మా క్లయింట్ యొక్క షెడ్యూలు ఆస్తిని కబ్జా చేయుటకు, మా క్లయింట్‌ను బ్లాక్‌మెయిల్ చేయుటకు, మా క్లయింట్ యొక్క సంతకములను ఫోర్జరీ చేసి విక్రయ ఖరారు అగ్రిమెంట్ సృష్టించినాడని మా క్లయింట్‌కు అతను పంపించిన నోటీస్ ద్వారా తెలియవచ్చినది. వెంటనే మా క్లయింట్ పై తెలిపిన చెన్నుపాటి వేణుగోపాల్ సృష్టించిన విక్రయ ఖరారు అగ్రిమెంట్ కాపీని పంపించమని తిరుగు సమాధానం తేది: 15.02.2024న తన లాయరు ద్వారా చెన్నుపాటి వేణుగోపాల్ యొక్క లాయర్‌కు పంపించటమైనది. చెన్నుపాటి వేణుగోపాల్ తాను సృష్టించిన విక్రయ ఖరారు అగ్రిమెంట్ మా క్లయింట్‌కు ఉద్దేశ్యపూర్వకముగా ఇంతవరకు పంపకపోగా మా క్లయింట్ ఆస్తి విషయమై తేది: 18.02.2024న సాక్షి పేపర్లో ప్రకటన ఇచ్చియున్నారు. సదరు వేణుగోపాల్ సాక్షి పత్రికలో తేది:18.02.2024న ఇచ్చిన ప్రకటన పూర్తిగా అవాస్తవ ప్రకటన, మోసపూరిత ప్రకటన మాత్రమే అని మా క్లయింట్ తెలియపరచుచున్నారు. మా క్లయింటుకు విక్రయ ఖరారు అగ్రిమెంట్ కాపీని ఇవ్వకుండా చట్టంనుండి తప్పించుకునేందుకు మా క్లయింటును బ్లాక్ మెయిల్ చేసేందుకు మాత్రమే తేది: 18.02.2024న చెన్నుపాటి వేణుగోపాల్ పత్రికా ప్రకటన ఇచ్చినట్లుగా మా క్లయింటు యావన్మందికి తెలియపరచుచున్నారు. మా క్లయింట్ చెన్నుపాటి వేణుగోపాలుకు షెడ్యూలు ఆస్తిని అమ్ముట కానీ, అడ్వాన్సు తీసుకొనుట కానీ, విక్రయ ఖరారు అగ్రిమెంట్ తయారు చేయించి యిచ్చుటకానీ నిజం కాదు. కేవలం మా క్లయింటును బ్లాక్ మెయిల్ చేయుటకు సృష్టించిన అగ్రిమెంట్ మాత్రమే.

షెడ్యూలు ఆస్తి విషయమై చెన్నుపాటి వేణుగోపాల్ సృష్టించిన విక్రయ ఖరారు అగ్రిమెంట్ చెల్లనేరదని మా క్లయింట్ యావన్మందికి ఇందుమూలముగా తెలియపరచటమైనది. చెన్నుపాటి వేణుగోపాల్ మా క్లయింటు యొక్క ఆస్తి విషయమై తేది: 04.09.2023న సృష్టించిన అగ్రిమెంట్ విషయమై, అతనిపైన సదరు అగ్రిమెంట్ సృష్టించుటకు సహకరించిన వారందరిపైనా చట్టరీత్యా చర్యలు గైకొనగలరని ఇందుమూలముగా వారందరికి మా క్లయింట్ తెలియపరచటమైనది. మా క్లయింట్ యొక్క షెడ్యూలు ఆస్తి విషయమై సదరు చెన్నుపాటి వేణుగోపాల్‌తో ఎవరు ఎలాంటి లావాదేవీలు జరిపినా అవి చట్టరీత్యా చెల్లనేరవు అని యావన్మందికీ తెలియపరచటమైనది.

షెడ్యూల్: - ప్రకాశం జిల్లా - ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ యిలాకా - ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్- ఒంగోలు రూరల్ గ్రామ సర్వే నెం.188/3లో - దస్తావేజు నెం. 2364/1979రు ప్రకారం నా క్లయింటు కొనుగోలు చేసిన 118 గదులలో 92 గదుల 54 చదరపు అడుగుల ఖాళీ స్థలమునకు హద్దులు :- **తూర్పు:** డా॥ ప్రసాద్ ఇంటి ప్రహరీగోడ మరియు ఇతరుల ఆస్తి **దక్షిణం:** సునీత డయాబెటిక్ హాస్పిటల్ ప్రహరీ గోడ **పడమర:** బైపాస్ రోడ్డు **ఉత్తరం:** లావు శ్రీకాంత్ ప్రహరీ గోడ.
ఈ హద్దులలో 92 గదుల 54 చదరపు అడుగుల ఖాళీ స్థలము.

ఒంగోలు,
తేది: 20-02-2024
ఇట్లు : పంగులూరి గోవిందయ్య, గనిపినేని శ్రీనివాసులు
అడ్వకేట్స్, ఒంగోలు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం.37-1-41, 1వ అంతస్థు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, పిన్-523001.

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యన్‌సియల్‌టి బెంచ్-2 చెన్నై వారి ఉత్తర్వు తేది.09-11-2022 ప్రకారము పూర్వము శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో కలుపబడి తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడి) మరియు (మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఫైనాన్స్ లేఖ తేది.30-11-2022 ప్రకారం అనుమతిపొంది శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చబడినది). కంపెనీల చట్టం 2013 నందు రిజిష్టరు కాబడి మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్ చేపట్టుటకు రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా నందు రిజిస్ట్రేషన్ కాబడియున్నది. కంపెనీ యొక్క రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీతలు ఈ క్రింద తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించబడిన తేదీన డిమాండు నోటీసు జారీ చేయడమైనది.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని ది.16-02-2024న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా: ఋణగ్రహీత(లు)/ సహ-ఋణగ్రహీత(లు)/ హామీదార్ల యొక్క పేర్లు: 1) దొండపాటి వాసు, తండ్రి: ఉమామహేశ్వరరావు, డోర్ నెం.42-1-39, కరవాది డొంక, కమ్మపాలెం, ఒంగోలు, ప్రకాశం జిల్లా (ఋణగ్రహీత మరియు చట్టపరమైన వారసుడు-3) **2) దొండపాటి లక్ష్మి, భర్త: వాసు,** డోర్ నెం.42-1-39, కరవాది డొంక, కమ్మపాలెం, ఒంగోలు, ప్రకాశం జిల్లా. **3) దొండపాటి ఉమామహేశ్వరరావు (లేటు), తండ్రి: కోటయ్య,** డోర్ నెం.42-1-39, కరవాది డొంక, కమ్మపాలెం, ఒంగోలు, ప్రకాశం జిల్లా. **4) దొండపాటి పద్మావతి, భర్త: ఉమామహేశ్వరరావు,** డోర్ నెం.42-1-39, కరవాది డొంక, కమ్మపాలెం, ఒంగోలు, ప్రకాశం జిల్లా (హామీదారు మరియు గ్యారంటర్ యొక్క చట్టపరమైన వారసుడు-3). **5) బైరపునేని శేఖర్, తండ్రి: కోటయ్య,** డోర్ నెం. 40-1-26, కమ్మపాలెం, ఒంగోలు, ప్రకాశం జిల్లా. **6) దొండపాటి లక్ష్మీ ప్రసన్న, తండ్రి: ఉమామహేశ్వరరావు,** డోర్ నెం.42-1-39, కరవాది డొంక, కమ్మపాలెం, ఒంగోలు, ప్రకాశం జిల్లా (హామీదారు యొక్క చట్టపరమైనవారసుడు-3)
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము : రూ.1,02,41,600/- (అక్షరాల ఒక కోటి రెండు లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల రూపాయలు మాత్రమే), లోన్ అకౌంట్ నెంబరు **: ONGL2TF1703290002. డిమాండ్ నోటీసు తేది : 30-05-2023.**

స్థిరాస్తుల వివరములు

సెక్యూర్డ్ అసెట్స్ యొక్క ఆస్తి చిరునామా : షెడ్యూలు ఆస్తి దొండపాటి వాసు, తండ్రి: ఉమామహేశ్వరరావు, దొండపాటి ఉమామహేశ్వరరావు, తండ్రి: కోటయ్య, దొండపాటి పద్మావతి, భర్త: ఉమామహేశ్వరరావు వారి పేరులో కలదు. షెడ్యూల్-1: ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ జిల్లా, ఒంగోలు మునిసిపల్ కార్పోరేషన్, అన్నవరప్పాడు గ్రామ అకౌంట్స్ నందు సర్వే నెం. 137/1 నందు గల య 0.74 సెంట్లు నందు గల 1743 చ.అడుగులు లేదా 24 గదులు మరియు 15 చ.అడుగులు లేదా 193.6/9 చ.గ.లు లేదా 161.868 చ.మీ. ఖాళీ స్థలమునకు హద్దులు: **తూర్పు:** డొంక, **పడమర:** తానికొండ సుబ్బయ్య మరియు ఇతరులు ఇతరులకు విక్రయించిన ప్లాట్లు. **ఉత్తరం:** బిజివాడ వెంకటేశ్వర్లు ఇతరులకు విక్రయించిన ప్లాట్లు. **దక్షిణం:** సోమని నారయ్య యొక్క భూమి. **షెడ్యూల్-2 ఐటెం నెం.1:** ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ జిల్లా, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్, ఒంగోలు గ్రామము అకౌంట్స్ నందు వార్డు నెం.5, బ్లాక్ నెం.13, టి.ఎస్.నెం.837, బొల్లినేనివారి పాలెం, అసెస్‌మెంట్ నెం.6900, డోర్ నెం. 42-1-39 నందు 12 1/2 గదులు లేదా 100 చ.గ.లు లేదా 83.613 చ.మీ.లు నందు 5 1/2 గదులు లేదా 396 చ.అ. లేదా 36.790 చ.మీ.లు విస్తీర్ణములోని పెంకుటిల్లు ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం.ఎస్.6407/డి2, తలుపులు, డోర్ ఫ్రేమ్స్, కిటికీలు మొదలగు వాటితో కలదు. దీనికి హద్దులు: **తూర్పు:** మున్సిపల్ బజార్, **పడమర:** గోటినేని యలమంద మరియు ఇతరుల స్థలం. **ఉత్తరం:** బైరపనేని నారమ్మ మరియు ఇతరుల ఆస్తి. **దక్షిణం:** అలూరు వెంకయ్య మరియు కాట్రగడ్డ సుబ్బయ్య గార్ల ఆస్తి. **ఐటెం నెం.2:** ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ జిల్లా, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్, ఒంగోలు గ్రామ అకౌంట్స్‌నందు వార్డు నెం.5, బ్లాక్ నెం.13, టి.ఎస్.నెం.837, బొల్లినేనివారి పాలెం, స్థలము నందు 5 గదులు లేదా 40 చ.గ.లుకు డోర్‌నెం. 42-1-39, అసెస్‌మెంట్ 6900 ఖాళీస్థలమునకు హద్దులు: **తూర్పు:** కొల్లా సుబ్బారావు ఆస్తి. **పడమర:** మునిసిపల్ బజార్, **ఉత్తరం:** బైరపనేని సుబ్బారావు, **దక్షిణం:** అలూరు వెంకట సుబ్బయ్య మరియు కాట్రగడ్డ సుబ్బయ్య ఆస్తి.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (యస్‌యఫ్‌యల్) అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి [illegible]
తేది : 16-02-2024, ప్రదేశం : ఒంగోలు-1 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

క్రీడలతో మానసిక ఉల్లాసం



పోటీలను ప్రారంభిస్తున్న ఏకేయూ వీసీ మారెడ్డి అంజిరెడ్డి

ఒంగోలు: మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేవే క్రీడలు అని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్, ప్రొఫెసర్ మారెడ్డి అంజిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక యూనివర్శిటీ కాలేజీ ఆవరణలో జరిగిన 5వ పెడగాజీ గేమ్స్ మీట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీసీగా తాను బాధ్యతలు స్వీకరించిన తరువాత రెండో పర్యాయం ఈ ఆటల పోటీలు నిర్వహిస్తుండడం సంతోషంగా ఉందన్నారు. యూనివర్శిటీలో స్పోర్ట్ బోర్డును ఏర్పాటు చేస్తామని మరో మూడు నెలల్లో పేర్నమిట్ట క్యాంపస్‌లోకి యూనివర్శిటీ పరిపాలన భవనం మారగానే ఈ చర్య చేపడతామని తెలిపారు. అంతే కాకుండా తమ పరిధిలో గుర్తింపు పొందిన 224 కాలేజీల విద్యార్థులకు కూడా మెగా ఈవెంటస్ నిర్వహిస్తామన్నారు. మారుమూల ప్రాంతమైన మన యూనివర్శిటీ నుంచి జాతీయ స్థాయిలో సైతం ప్రతి ఈవెంట్‌లో ఒకరు లేదా ఇద్దరు ఉండేలా చర్యలు చేపడతామన్నారు. యూనివర్శిటీలో స్పోర్ట్స్ మీట్ అందుబాటులోకి రావడం ద్వారా చిన్నారులకు మంచి శిక్షణ ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఆయన వాలీబాల్, హ్యాండ్‌బాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలను ప్రారంభించారు. ప్రొఫెసర్ రాజమోహన్, డీఏస్‌డీఓ జి.రాజరాజేశ్వరి, రిజిస్ట్రార్ హరిబాబు, ఓఎస్‌డీ కేవీఎస్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మల మణి తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం విజేతలకు రిమ్స్ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సీహెచ్ హిమశిల్ప, ఏకేయూ సోషల్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ ఎస్.నిర్మలామణి , స్పోర్ట్స్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఐ.దేవీ వరప్రసాద్ పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యుల రక్తదానం



రక్తదానం చేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

ఒంగోలు టౌన్: చీమకుర్తికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు రక్తదానం చేశారు. మంగళవారం ఒంగోలులోని రెడ్‌క్రాస్ సంస్థ కార్యాలయంలో సంస్థకు చెందిన 19 మంది సభ్యులు రక్తదానం చేశారు. సంస్థ అధ్యక్షుడు డాక్టర్ మహబూబ్ అలీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు, ఆపరేషన్లు, కొన్ని రకాల వ్యాధులతో బాధపడుతున్న వారు అనేక మంది సకాలంలో రక్తం దొరక్క ప్రాణాలు విడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తమ సంస్థ తరపున ప్రతి ఏడాది రక్తదానం చేస్తున్నట్లు తెలిపారు. బి.నాగేశ్వరరావు, షేక్ జిలాని బాషా, రెడ్‌క్రాస్ కన్వీనర్ మంగళగిరి నరసింహారావు, డాక్టర్ సుధాకర్, టెక్నీషియన్లు సంతోష్, సింధూర పాల్గొన్నారు.

బాల భవిత కేంద్రంలో ఏసీ ఏర్పాటు



ఏసీ అందజేస్తున్న సూర్య శ్రీ ట్రస్ట్ సభ్యులు

ఒంగోలు టౌన్: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని బాల భవిత కేంద్రంలో దాతల సహకారంతో సూర్యశ్రీ ట్రస్ట్ ఏసీ ఏర్పాటు చేసింది. ప్రవాస భారతీయులు మిందిశ్రీనివాసరావు, రాజ్ గోపాల్ గొట్టపు సహకారంతో రూ. 40 వేల రుపాయల విలువ చేసే ఏసీని టూ టౌన్ సీఐ జగదీష్ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యదర్శి షేక్ మాట్లాడుతూ.. పుట్టకతో వచ్చే గుండె జబ్బులు, మూర్ఛ, విటమిన్ లోపం వల్ల వచ్చే బుద్ధి మాంద్యంతో బాధపడుతున్న చిన్నారులు చికిత్స కోసం ప్రతి రోజు అనేక మంది బాల భవిత కేంద్రానికి వస్తుంటారని చెప్పారు. అలాంటి చిన్నారుల సౌకర్యం కోసం ఏసీ ఏర్పాటు చేశామని తెలిపారు. సూర్యశ్రీ ట్రస్ట్ నిర్వాహకులను సీఐ జగదీష్ అభినందించారు. కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, మనసేవ శ్రీనివాసరావు, బాల భవిత కేంద్రం వైద్యులు భగీరథి, శ్రీచందు, ఎస్. సునీత, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.


ఆరోగ్య సురక్షతో ఆనందం



పెదకొత్తపల్లిలో వృద్ధుడిని పరామర్శిస్తున్న ఎంపీడీఓ సుగుణమ్మ

మద్దిపాడు: ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమమే జగనన్న ఆరోగ్య సురక్ష అని ప్రతి వ్యక్తికీ ఆరోగ్యం కల్పించేందుకు ఆయన ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటున్నారని ఎంపీడీఓ సుగుణమ్మ అన్నారు. కార్యక్రమం పేద ప్రజలకు వరమని పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రుల్లో పని చేసే స్పెషలిస్టు డాక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. అవసరమైన వారికి వారి సిఫారసుల మేరకు కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్సలు చేయించుకోవడానికి ఆరోగ్యశ్రీకార్డులు కూడా ముఖ్యమంత్రి అర్హులందరికీ ఇచ్చారన్నారు. గతంలో ఐదు లక్షల రూపాయల వరకూ చికిత్స పొందడానికి అవకాశం ఉందని, కానీ ప్రస్తుతం 25 లక్షల రూపాయల వరకూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకోవడానికి ప్రభుత్వం పెంచిందని తెలిపారు. ప్రజలు ఇటువంటి కార్యక్రమాలను ఉపయోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. ముందుగా ఆమె అన్ని స్టాల్స్ పరిశీలించి రోగులతో డాక్టర్లతో మాట్లాడారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు గట్టినేని అయ్యన్న, వైద్య నిపుణులు డాక్టర్ రామాంజనేయులు, ఎన్‌పీ సుస్మిత, పీహెచ్‌సీ డాక్టర్లు ఆనందమోహన్, శ్రావణ్, జగదీష్, వినీల, పీహెచ్‌సీ వైద్యశాఖ సిబ్బంది సచివాలయ సిబ్బంది వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దళిత, గిరిజనులకు అవకాశాలు కల్పించండి



చర్చిస్తున్న సంఘ సభ్యులు

ఒంగోలు సెంట్రల్: వనరులు వాటా, నిర్ణయాధికారంలో దళిత గిరిజనులకు అవకాశాలు కల్పించాలని దళిత, ఆదివాసి రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేశ కుమార్ కోరారు. ఒంగోలు ప్రెస్ క్లబ్‌లో జిల్లా దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కమిటీ సమావేశం నిర్వహించారు. బడ్జెట్ వాచ్ జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. బడ్జెట్ వాచ్ కమిటీ మెంబర్ గుమ్మళ్ల నరసింహారావు, దళిత ఐక్య వేదిక జాతీయ నాయకులు చప్పిడి వెంగళ రావులు నేటి మ్యానిఫెస్టోలో ఉండాల్సిన అంశాలపై మాట్లాడారు. పలువురు నేతలు వేము రామాంజనేయులు, బద్ద కోటి, దాసరి సుందరం, గోపాలరావు, ఈగ శ్రీనివాసరావు, చిట్టిమాట సంపత్ కుమార్, ఎస్. హరిక్రిష్ణ, షేక్ జిలానీ, కోటేశ్వరరావు, నాగమణి, వెంకటరావు పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

విశ్వ కర్మ యోజన ఉపయోగించుకోండి



ఐఈడీఎస్ ఏడీ, సంఘ బాధ్యులను సన్మానిస్తున్న నాయకులు

ఒంగోలు సెంట్రల్: పీఎం విశ్వకర్మయోజనపై అవగాహన కలిగి, సంప్రదాయ చేతి వృత్తుల వారంతా ఉపయోగించుకోవాలని ఐఈడీఎస్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కేఎల్‌ఎస్ రెడ్డి కోరారు. కావేరీ గ్రాండ్ లో మంగళవారం ఎంఎస్‌ఎంఈ వైజాగ్ ఆధ్వర్యంలో చేతి వృత్తులు హస్త కళల వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంప్రదాయ చేతి వృత్తుల వారికి ఈ పథకం ఉపయోగపడుతుందని వక్తలు వివరించారు. అనంతరం ఆయా సంఘ నాయకులను సన్మానించారు. డీఐసీ జనరల్ మెనేజర్ శ్రీనివాసరావు, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బాల సుబ్రమణ్యం, డీఆర్‌డీఏ ప్రతినిధి, లీడ్ బ్యాంక్ మేనేజర్ అనిల్‌కుమార్, మహిళా సంఘ ప్రతినిధి వినుకొండ శ్యామల, ప్రసన్న లక్ష్మి 170 మంది కళాకారులు పాల్గొన్నారు.

శనగ పంటలో నూతన వంగడాల క్షేత్ర సందర్శన



ఒంగోలు సెంట్రల్/టంగుటూరు: రైతులు సాగు చేసిన శనగ నూతన వంగడాలను నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ శనగ విత్తన పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఒంగోలు మండలం మండువవారిపాలెం, టంగుటూరు మండలం ఆలకూరపాడులో శనగ పంటను శాస్త్రవేత్త డాక్టర్ జయలక్ష్మి, కీటకాల విభాగం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మంజునాథ, ఆత్మ పీడీ అన్నపూర్ణ పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో 80 వేల ఎకరాలల్లో శనగ పంటను రైతులు ఏటా సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. గత మూడేళ్ల నుంచి శనగలో ఎండు తెగులు, వేరు కుళ్లు సమస్యతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ తెగులు నివారించేందుకు ప్రత్యామ్నాయంగా కాక్-2, జేజే-11 రకం విత్తనాల్లో నూతన వంగడాలైన ఎన్‌బీఈజీ -776, ఎన్‌బీఈజీ-769, ఎన్‌డీఈజీ -119, ఎన్‌బీఈజీ- 844, 834, 810, 833ను రైతులకు అందించినట్లు వివరించారు. సాగు చేసిన కొత్త వంగడానికి ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి 9 నుంచి 10 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని అభిప్రాయపడ్డారని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో ఏడీఏ రమేష్ బాబు, వ్యవసాయాధికారులు కిషోర్‌బాబు, స్వర్ణలత, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.